క్లుప్తంగా

పత్తిలో సస్యరక్షణ చేపట్టాలి

నరసరావుపేట రూరల్: పత్తి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సహాయ వ్యవసాయ సంచాలకులు కేవీ శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని ఇస్సపాలెంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏడీఏ కేవీ శ్రీనివాసరావు, ఏవో ఐ.శాంతి, డాట్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.నగేష్‌లు కార్యక్రమంలో పాల్గొని పంటలను పరిశీలించారు. పత్తి పంటలో పచ్చ దోమను గుర్తించి నివారణ చర్యలను రైతులకు తెలియజేశారు. పచ్చదోమ ఆకుకు రెండు పురుగులు ఉన్నట్టయితే రెజెంట్ 2ఎంఎల్‌కు ఒక లీటరు నీటిని కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. తామర పురుగు, పేనుబంకకు కూడా పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కె.బ్రహ్మయ్య, గ్రామ వ్యవసాయ సహాయకులు జాహ్నవి, రైతులు పాల్గొన్నారు.

కే-రిడ్జి విద్యార్థులకు భరతముని అవార్డు

నరసరావుపేట ఈస్ట్: తెలంగాణ సరస్వతి కళాపరిషత్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన కూచిపూడి ఫెస్ట్- భరతముని అవార్డ్స్ ఫర్ ఎక్సలెన్స్ సాంస్కృతిక కార్యక్రమంలో కే-రిడ్జి పాఠశాల విద్యార్థులు పాల్గొని భరతముని అవార్డు అందుకున్నట్టు పాఠశాల ప్రిన్సిపల్ జి.బర్నబాస్ మంగళవారం తెలిపారు. తమ విద్యార్థులు సమంత, నిత్య, వినీషే, హర్షిణి, రాఘవర్షిణి, లాస్యాంజలి, లాస్యశ్రీ, దీక్షిత అవార్డు అందుకున్న వారిలో ఉన్నారని తెలిపారు. విద్యార్థులకు పాఠశాల చైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ బర్నబాస్, క్యాంపస్ ఇన్‌చార్జ్ కోట బాపూజీ, నృత్య ఉపాధ్యాయులు వెంకట్, జోతిర్మయి అభినందించారు.

అంటువ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి

శావల్యాపురం వైద్యాధికారి రాధాకృష్ణన్

శావల్యాపురం: వర్షాకాలంలో సీజనల్‌గా ప్రబలే అంటువ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మాణ్యం రాధాకృష్ణన్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు జ్వరాలు, డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా తదితర అంటువ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్య అధికారులు సిబ్బంది ప్రజల్లో చైతన్యం పెంపొందించాలన్నారు. మురుగుకాల్వల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా దోమల వ్యాప్తి చెందకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. దోమల నియంత్రణకు దోమతెరలు వినియోగించాలన్నారు. అలాగే ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని అంటువ్యాధులు ప్రబలినప్పుడు సత్వరమే వైద్యాధికారికి సమాచారం తెలియజేయాలన్నారు. సత్వరమే వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది విధుల్లో అలసత్వం వహించరాదన్నారు.

ప్రమాద బాధితుడికి న్యాయం చేయాలి

నరసరావుపేట రూరల్: విద్యుత్ ప్రమాదంలో కాళ్లు, చేతులు కోల్పోయిన ప్రైవేటు కార్మికుడికి న్యాయం చేయాలని జొన్నలగడ్డలోని విద్యుత్ శాఖ ఎస్ఈ కార్యాలయం ఎదుట ప్రజాసంఘాలు, బాధితులు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఏడీఏ యల్లమందను కలిసి బాధితుడికి న్యాయం చేయడంతో పాటు నిర్లక్ష్యం వహించిన విద్యుత్ శాఖ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. కారంపూడి మండలం పెదకోదంగుల్లలో వర్ల సాగర్‌బాబు విద్యుత్ పనులు ప్రైవేటుగా నిర్వహిస్తున్నాడని తెలిపారు. 2023లో జరిగిన వెంకటేశ్వర రథోత్సవానికి 11 కేవీ విద్యుత్ తీగలు అడ్డుగా ఉండటంతో వాటిని తొలగించే సమయంలో విద్యుత్ షాక్‌కు గురైనట్టు తెలిపారు. ఈ ప్రమాదంలో సాగర్‌బాబు కాళ్లు, చేతులు పడిపోయి కిడ్నీలు దెబ్బతిని నడవలేని స్థితికి చేరుకున్నట్టు వివరించారు. విద్యుత్‌శాఖ సిబ్బంది సమక్షంలోనే ప్రమాదం జరిగిందని, రెవెన్యూ అధికారులు మాత్రం తప్పుగా రిపోర్ట్ ఇచ్చారని తెలిపారు. విద్యుత్‌శాఖ అధికారులు నిర్లక్ష్యం వలన సాగర్‌బాబు వికలాంగుడిలా మారాడని విమర్శించారు. బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోని సాగర్‌బాబుకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కోఆర్డినేటర్ రెడ్డిబోయిన ప్రసన్నకుమార్, పీడీఎం నాయకులు వై.వెంకటేశ్వరరావు, నల్లపాటి రామారావు, జిల్లా అధ్యక్షులు షేక్ మస్తాన్‌వలి, జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణ, ఏపీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.కోటనాయక్, సాగర్‌బాబు భార్య వర్ల కేజియ పాల్గొన్నారు.

యానాది కాలనీ అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి

నూజెండ్ల: యానాది కాలనీలో మౌలిక వసతుల కల్పనకు మండలస్థాయి అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని నియోజక వర్గ ప్రత్యేకాధికారి, డ్వామా పీడీ సిద్ధ లింగమూర్తి ఆదేశించారు. మండలంలోని కమ్మవారిపాలెం యానాది కాలనీని మండల స్థాయి అధికారులతో కలిసి పరిశీలించారు. యానాదులకు కావలసిన అవసరాలు అడిగి తెలుసుకున్నారు. కాలనీవాసులకు ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాల అందేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. అర్హులైన వారందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని అలాగే జాబ్ కార్డులు అందజేసి ఉపాధి పనులు కల్పించాలని మండల అభివృద్ధి అధికారులకు సూచించారు. మహిళలకు డ్వాక్రా గ్రూపు ఏర్పాటు చే యించి వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడేలా రుణాలు మంజూరు చేయించాలని వెలుగు అధికారులకు తెలిపారు.



మాచవరంలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు



వినుకొండలో నివాళులర్పిస్తున్న యోగివేమన రెడ్ల సంఘం అభిమానులు



చిలకలూరిపేటలో అన్నదానం నిర్వహిస్తున్న మాజీ మంత్రి రజినీ, ఇతర నాయకులు



చిలకలూరిపేటలో బైక్ ర్యాలీలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



రామిరెడ్డిపేట పాతసమితి కార్యాలయ సెంటర్‌లో ఏర్పాటుచేసిన అన్నదానం

జన హృదయాల్లో సజీవుడు డాక్టర్ వైఎస్సార్

- భావి ప్రభుత్వాలకు పద నిర్దేశం చేసిన మహానేత
- మాజీ మంత్రి విడదల రజిని
- మహానేతకు ఘన నివాళి



వినుకొండలో నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



రొంపిచర్ల బొడ్డురాయి సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి నివాళి అర్పించిన అనంతరం మాట్లాడుతున్న డాక్టర్ గోపిరెడ్డి



వైఎస్సార్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

చిలకలూరిపేట: మహనీయులకు మరణం ఉండదని, ప్రజల గుండెల్లో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఎప్పటికీ కొలువై ఉంటారని మాజీమంత్రి విడదల రజిని తెలిపారు. మహానేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని ముందుగా పట్టణంలోని ఎన్ఆర్‌టీ రోడ్డులో ఉన్న మాజీ మంత్రి నివాస ప్రాంగణంలో ఏర్పాటు చేసిన డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి మంగళవారం నివాళులు అర్పించారు. అనంతరం భారీబైక్ ర్యాలీగా బయలుదేరి భాస్కర్ సెంటర్‌లోని డాక్టర్ వైఎస్సార్, మాజీ ఎమ్మెల్యే సోమేపల్లి సాంబయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అక్కడే అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి విడదల రజిని మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్, రుణమాఫీ, ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, 108, 104, ఇందిరమ్మ ఇళ్ల వంటి ఎన్నో పథకాలను వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టి చరిత్రలో నిలిచి పోయారని గుర్తు చేశారు. మహానేత ప్రవేశపెట్టిన ఎన్నో పథకాలు ఇప్పటికీ రెండు తెలుగు రాష్ట్రాల్లో అమలౌతున్నాయంటే పాలనపై ఆయన ఏ స్థాయిలో ముద్ర వేసుకున్నారో అర్థం చేసుకోవచ్చొన్నరు. వైఎస్సార్ అంటే పేదలకు ఆశాకిరణమని, పేదల జీవితాలకు ఆయన పేరే ఒక భరోసా అని కొనియాడారు.

అన్నీ ఆదర్శ లక్షణాలే...

ప్రజలు ఆరాధించాలంటే, ప్రజల మనసు గెలుచుకోవాలంటే ఎన్నో ఆదర్శ లక్షణాలు ఉండాలని అలాంటి లక్షణాలు ఉండబట్టే కోట్లాది ప్రజల మనసులు వైఎస్సార్ గెలుచుకున్నారని చెప్పారు. ప్రతి రాజకీయ నాయకు డు వైఎస్సార్‌ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆయన ధైర్యం, త్యాగనిరతి, పట్టుదల, మొక్కవోని సంకల్పం, మాట ఇస్తే తప్పని నైజం, ఆత్మవిశ్వాసం, నమ్ముకున్నవారి కోసం ఎంతైనా సాయం చేసే గుణం వైఎస్సార్‌ను మహానేతను చేశాయని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో ఆయన తనయుడు వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పయనిస్తూ ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందజేశారని చెప్పారు. అక్కడి నుంచి జాకీర్‌హుస్సేన్ వీధి, మద్దినగర్, సుభాని నగర్, పురుషోత్తమపట్నం, భావనారుషి నగర్, సుగాలీ కాలనీలలో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. కార్యక్రమంలో చిలకలూరిపేట పట్టణ, మండల, నాదెండ్ల, యడ్లపాడు మండలాల పార్టీ అధ్యక్షులు షేక్ దరియావలి, దేవినేని శంకరరావు, మంగు ఏడుకొండలు, వడ్డేపల్లి నరసింహా రావు, పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కందుల శ్రీకాంత్, నాయకులు సింగారెడ్డి కోటిరెడ్డి, వలేటి వెంకటేశ్వరరావు, కుప్పాల ప్రభుదాసు, ఏకాంబరపు సునీత, కొచ్చెర్ల కిషోర్, అప్పాపురం షేక్ రమేష్‌బాబు, దాసరి అంజలి, మానుకొండ శేషిరెడ్డి, మైలారాజేష్, కొప్పురావూరి పటేల్, ఉడతా వెంకటేశ్వరరావు, తాళ్ల అంజిరెడ్డి, కొండవీటి ఆంజనేయులు, షేక్ యూసుఫ్ అలి, వడితే కోట్యానాయక్ పాల్గొన్నారు.

నరసరావుపేటలో...

నరసరావుపేట: ఆదర్శవంతమైన పరిపాలన అందించి పాలకులకు స్ఫూర్తి నిచ్చిన నాయకుడు దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి అని మాజీ ఎమ్మెల్యే, పార్టీ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. వైఎస్సార్ ఆశయాలను నెరవేర్చేందుకు 2029లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల ఆశీస్సులతో తిరిగి ముఖ్యమంత్రి కాబోతున్నారని అన్నారు. వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణులు వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. మధ్యలో వర్షం కురిసినా ఎక్కడా కార్యక్రమాలు ఆపకుండా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో డాక్టర్ గోపిరెడ్డి జిల్లా పార్టీ కార్యాలయంలో వందలాది పార్టీ శ్రేణుల మధ్య వైఎస్సార్ ప్రతిమకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వందలాది మంది నాయకులు, కార్యకర్తలతో ర్యాలీగా బయలుదేరి ఎస్పీ కార్యాలయానికి ఎదురుగా ఉన్న వైఎస్సార్ విగ్రహానికి డాక్టర్ గోపిరెడ్డి పూలుచల్లి కొబ్బరికాయలు కొట్టి నివాళులు అర్పించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. పట్టణంలోని రామిరెడ్డిపేట పాతసమితి కార్యాలయ సెంటర్‌లో విగ్రహానికి నివాళులు అర్పించారు. అక్కడి పార్టీ నాయకులు సుమారు మూడవేలమందికి అన్నదానం నిర్వహించారు. బరంపేట మిట్టబజారు, సత్తెనపల్లిరోడ్డులోని ఇందిరానగర్, సీబీ కాలనీ, క్రిష్టియన్‌పాలెం సమీపంలో విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయా విగ్రహాల వద్ద నాయకులు ఏర్పాటుచేసిన అన్నదానాన్ని ప్రారంభించారు. అలాగే ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా వైఎస్సార్ పీటీడీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులు అర్పించి ఆర్టీసీ ఉద్యోగులు ఏర్పాటుచేసిన అన్నదానం ప్రారంభించారు. ప్రకాష్‌నగర్ 60 అడుగుల రోడ్డు, రిక్షాసెంటర్, షాలెంనగర్, రెడ్డినగర్‌లలో ఉన్న విగ్రహాలకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ దివంగత మహానేత డాక్టర్ వైఎస్సార్ పేద ప్రజలకు చేసిన మంచి పనులు ఎప్పటికీ చిరస్థాయిగా రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతాయని అన్నారు. ఇంటలెక్చ్యువల్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి ఇయం.స్వామి, సీనియర్ నాయకులు షేక్ ఖాజావలి మాస్టారు, పొన్నపాటి ఈశ్వరరెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు పదముత్తం చిట్టిబాబు, జిల్లా కార్యదర్శి ఎస్.సుజాతాపాల్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బొబ్బిలి శ్రీలక్ష్మి, అంగన్వాడీ విభాగ రాష్ట్ర కార్యదర్శి హెల్డా ఫ్లారెన్స్, పట్టణ అధ్యక్షులు షేక్ కరిముల్లా, వర్కింగ్ అధ్యక్షులు అచ్చిశివకోటి, నిడమానూరి సురేంద్ర, పలు కార్పోరేషన్ల మాజీ డైరక్టర్లు పాలపర్తి వెంకటేశ్వరరావు, కందుల ఎజ్రా, జిల్లా మున్సిపల్ విభాగ అధ్యక్షులు షేక్ రెహమాన్, పట్టణ కార్యదర్శి మద్దిరెడ్డి నరసింహారెడ్డి, మాజీ కౌన్సిలర్ మాగులూరి రమణారెడ్డి, నరసరావుపేట, రొంపిచర్ల మండల కన్వీనర్లు తన్నీరు శ్రీనివాసరావు, కురుగుంట్ల శ్రీనివాసరెడ్డి, సీహెచ్.రాధాకృష్ణారెడ్డి, పొన్నపాటి విజయకృష్ణారెడ్డి, ఏరువ కోటిరెడ్డి, సానికొమ్ము సుబ్బారెడ్డి, పీడీ కృష్ణారెడ్డి, దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గంటెనపాటి గాబ్రియేలు, ముడియం శేషమ్మ, ఎన్‌కే ఆంజనేయులు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ యోగి వేమారెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో ..

వినుకొండ: శ్రీ యోగి వేమారెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సమితి అధ్యక్షులు ఆరె శివారెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ ప్రతి ఒక్కరి గుండెలో బతికే ఉన్నారన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో సంఘం మాజీ ప్రెసిడెంట్ మూలె వెంకటేశ్వరరెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ బాలిరెడ్డి, ప్రముఖ లాయర్ చెన్నకేశవ రెడ్డి, మాజీ ఎంపీపీ ములకా రామతులసి రెడ్డి, సమితి సెక్రటరీ సుధాకర రెడ్డి, టెజరర్ యారం రామిరెడ్డి, ఎంపీపీ జయరాంరెడ్డి, డా.కిషోర్‌రెడ్డి, కొత్త కృష్ణారెడ్డి, మూలె బాల చెన్నారెడ్డి, కేసరి ప్రకాష్‌రెడ్డి, లాయర్ రమణారెడ్డి, లాయర్ రామాంజిరెడ్డి, డా.శ్రీనివాసరెడ్డి, లాయర్ శివారెడ్డి, బిక్కం వెంకటనారాయణ రెడ్డి, జయకృష్ణారెడ్డి, ఎం.లక్ష్మీ టరెడ్డి, ఎం.శ్రీనివాసరెడ్డి, బెజ్జం వెంకటేశ్వరరెడ్డి, తుమ్మా రామకృష్ణారెడ్డి, యాతకుంట రవీంద్రరెడ్డి, రవీంద్రరెడ్డి, యన్న సుబ్బారెడ్డి, నాసర్‌రెడ్డి, కొండారెడ్డి, పుల్లారెడ్డి, మాలపాటి కోటిరెడ్డి, ఎరుకలరెడ్డి, సంజీవరెడ్డి, యజ్జం రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే బొల్లా ఆధ్వర్యంలో...

వినుకొండ: మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంగళవారం వైఎస్సార్ చిత్రపటానికి వైఎస్సార్ సీపీ పీఏసీ మెంబరు, వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బొల్లా మాట్లాడుతూ మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, జలయజ్ఞం, 108,104 వంటి సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. రైతులు అందరూ సుఖసంతోషాలతో ఉన్నారని అన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగించారన్నారు. కూట మి ప్రభుత్వంలో రైతాంగం తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, రైతులకు యూరియా సరఫరా లేక ఇక్కట్లు పడుతున్నారన్నారు. యూరియా ఎరువులు టీడీపీ నేతలకే పరిమితమయ్యాయన్నారు. రైతుల పట్ల కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. వైఎస్సార్ సీపీ హయాంలో రైతులను అన్ని విధాలుగా ఆదుకున్నామన్నారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం తప్ప ఈ కూటమి ప్రభుత్వం ఏమీ చేయడం లేదన్నా రు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి సూపర్‌సిక్స్ అనే అబద్ధపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. ఎన్నికల్లో గెలుపు కోసం చంద్రబాబు కుమారుడు లోకేష్ అనేక హామీలు ఇచ్చినా అవి ఇప్పటికీ నెరవేర్చని పరిస్థితి ఉందన్నారు. అమరావతి రైతులను మళ్లీ మోసం చేసే ఆలోచన చంద్రబాబు నాయుడు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ వైఎస్సార్ సీపీ సానుభూతిపరులపై పెట్టిస్తున్న అక్రమకేసుల మీదు ఉన్న శ్రద్ధ వినుకొండ నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు.

ప్రతి ఆంధ్రుడి గుండెల్లో డాక్టర్ వైఎస్సార్

రొంపిచర్ల: ప్రతి ఆంధ్రుడి గుండెల్లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉన్నాడని జిల్లా వైఎస్సార్ సీపీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని రొంపిచర్ల, సంతగుడిపాడు గ్రామాల్లో నిర్వహించిన డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రం, రాష్ట్ర ప్రజలు ఉన్నతస్థాయికి ఎద గాలన్నదే వైఎస్సార్ లక్ష్యమన్నారు. దేశంలోనే మొట్టమొదటి సారిగా ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి పేదవానికి ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి తెచ్చారన్నారు. 108, 104, గృహనిర్మాణం, ఫీజురీయింబర్స్‌మెంట్, జలయజ్ఞం, ప్రాజెక్టుల నిర్మాణం లాంటి కార్యక్రమాలను చేపట్టి ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన ముఖ్యమంత్రి వైఎస్సార్ అన్నారు. ఆయన బాట లో జగన్‌మోహన్‌రెడ్డి నడుస్తున్నారన్నారు. 2029లో తిరిగి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి అవుతారన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అలాగే మాచవరం, కొత్తపల్లి, వడ్లమూడివారిపాలెం, వి.రెడ్డిపాలెం, రామిరెడ్డిపాలెం, బుచ్చిబాపన్నపాలెం, వీరవట్నం, నల్లగార్లపాడు, మునుమాక, ముత్తనపల్లి, అలవాల, విప్పర్ల తదితర గ్రామాల్లో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించారు. భారీ అన్నదాన కార్య క్రమాలు కూడా నిర్వహించారు. గ్రామాలకు వస్తున్న డాక్టర్ గోపిరెడ్డికి గ్రామస్తులు ఎదురేగి స్వాగతం పలికారు. జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

శావల్యాపురంలో...

శావల్యాపురం: మహానేత డాక్టరు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 16 వ వర్ధంతి మండలంలోని కారుమంచి, పోట్లూరు, వేల్పూరు, శావల్యాపురం, గుంటుపాలెం తదితర గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, అభిమానులు కార్యకర్తలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని కనమర్లపూడి గ్రామంలో ఎస్సీ కాలనీలో వైస్సార్ సీపీ మండల కన్వీనర్ బోడెపూడి వెంకటేశ్వర్లు సారథ్యంలో ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు పాల్గొని డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. మాజీ శాసనసభ్యులు పీఏసీ సభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు తమవంతు కృషి చేయాలన్నారు. అనంతరం పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్సార్ సీపీ మండల కన్వీనర్ బోడెపూడి వెంకటేశ్వర్లు (కొండలు) వైస్ ఎంపీపీ చెన్నంశెట్టి రంగారావు, ఎంపీటీసీ సభ్యులు పోతురాజు, సర్పంచ్ యాగసిరి చెన్నమ్మ, మండల కోఆప్షన్ సభ్యులు దూదెకుల హుస్సేన్, వైస్సార్ సీపీ నేతలు తన్నీరు అంకారావు, బోడెపూడి శ్రీనివాసరావు, భీమని అంకారావు, తిరివిధి రమణారావు, పొట్టిపాటి శ్రీనివాసరావు, కొణతం ఏరుకలరెడ్డి, ఈశ్వరయ్య, కొండపల్లి వెంకయ్య, ఏసురాజు, ఐరామమూర్తి, కొండారెడ్డి, ముట్లూరి సత్యం, కావూరి రాధ పాల్గొన్నారు.

నాదెండ్లలో...

నాదెండ్ల: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతిని మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. అన్నదానాలు, అల్పాహార పంపిణీ చేశారు. వాడవాడలా వైఎస్సార్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గణపవరంలోని వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కాట్రు రమేష్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి, మున్సిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ కెల్లంపల్లి సుందరరావు, కౌన్సిలర్లు తులం సుధాకర్, ఆదంవలి, నాయకులు ఆముదాలపల్లి అంజి, అనిసెట్టి కోటేశ్వరరావు, కాటా వెంకటేశ్వర్లు, రహంతుల్లా, తులం శ్రీను, అయి తా శ్రీను, బొప్పూడి రామారావు, అధికారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. చిరుమామిళ్లలో మాజీ సొసైటీ చైర్మన్ కోటిరెడ్డి ఆధ్వర్యంలో, ఇర్లపాడులో మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మంగు ఏడుకొండలు, సాతులూరులో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఉడతా వెంకటేశ్వరరావు, తూబాడులో సర్పంచ్ గోళ్లమూడి కాశయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు మద్దూరి కోటిరెడ్డి, కనపర్రులో నియోజకవర్గ బీసీ సెల్‌అధ్యక్షుడు గుంజి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...

నరసరావుపేట: జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అలెగ్జాండర్ సుధాకర్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ చిత్రపటానికి ఘనమైన నివాళి అర్పించారు. వైఎస్సార్ అమలుచేసిన ఆరోగ్యశ్రీ పథకం ఎంతో మంది పేదలకు ఉపయోగపడిందని, రాష్ట్రంలో ఎంతోమంది పేద విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా డాక్టర్లు, ఇంజినీర్లు అయ్యారన్నారు. జిల్లా నాయకులు ఎస్‌ఎం.బాషా, సీదాకృష్ణ, పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

బొల్లాపల్లిలో...

బొల్లాపల్లి: మండలంలో దివంగత మహానేత వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. 16వ వర్ధంతి సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు గ్రామ గ్రామాన డాక్టర్ వైఎస్సార్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన రాజన్నను రాష్ట్ర ప్రజలు మరువలేని మహనీయుడని కొనియాడారు. పేద ప్రజలకు ఆయన అందించిన సంక్షేమ పథకాలను గుర్తు చేశారు.

సంక్షేమ పథకాల రూపంలో సజీవుడు రాజన్న

నూజెండ్ల: భౌతికంగా దూరమైనా తను ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల రూపంలో పేదల హృదయాల్లో కొలువైన నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని పార్టీ రాష్ట్ర కార్యదర్శి అమ్మిరెడ్డి అంజిరెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో దివంగత నేత వైఎస్సార్ 16 వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నూజెండ్లలో గ్రామ పార్టీ అధ్యక్షుడు దాట్ల వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి అమ్మిరెడ్డి అంజిరెడ్డి పాల్గొని ప్రసంగించారు. చిరునవ్వులు చిందించే అయన రూపం, ఆయన పలకరింపు ప్రజల హృదయాల్లో నేటికీ నిలిచి పోయిందన్నారు. వైఎస్సార్ ప్రవేశ పెట్టిన ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, విద్యార్థులకు ఫీజు రీయంబర్సుమెంట్ వంటి పథకాలు ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు కొనసాగిస్తున్నాయంటే ఆయనకు పేదల పట్ల ఉన్న నిబద్ధత అర్థమౌతుందన్నారు. కార్యక్రమంలో గ్రామ యూత్ ప్రసిడెంట్ మల్లెల బ్రహ్మయ్య, వంగూరి ప్రసాద్, మల్లంపాటి అంజిరెడ్డి, కుర్రా పాపిరెడ్డి, చిట్టి గురవారెడ్డి, అంగటి ధర్మారావు, అనిమిరెడ్డి, చిన్న సుబ్బారావు పాల్గొన్నారు.



నూజెండ్లలో నివాళులర్పిస్తున్న నాయకులు, అభిమానులు

వినుకొండలో....

వినుకొండ: పట్టణంలోని లాయర్‌స్ట్రీట్‌లో సీనియర్ న్యాయవాది వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు చింతలచెరువు వెంకిరెడ్డి కార్యాలయంలో మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. తొలుత వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకిరెడ్డి మాట్లాడుతూ మన ప్రాంతానికి మహానేత వైఎస్సార్ ఎన్నో అభివృద్ధి పనులు చేశారని, ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో పి. మల్లికార్జునరెడ్డి, కొమ్మిరెడ్డి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా హనుమాన్‌నగర్‌లో రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు గుంజి శ్రీనివాసరావు, పట్టణ పంచాయతీ రాజ్ వింగ్ అధ్యక్షులు షేక్ బాజీ, పట్టణ రైతు విభాగం అధ్యక్షులు పుల్లారెడ్డి, డాక్టర్ లక్ష్మీరెడ్డి, మంగమ్మ, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని విఠంరాజుపల్లి,బ్రాహ్మణపల్లి, నరగాయపాలెం, చాట్రగడ్డపాడు, చీకటీగలపాలెం, దొండపాడు తదితర గ్రామాల్లో అభిమానులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు.

యడ్లపాడులో...

యడ్లపాడు: దివంగత నేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా బోయపాలెం గ్రామంలో ఆయనకు పార్టీ శ్రేణులు ఘన నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు వంకాయలపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ అయిన వడ్డేపల్లి నరసింహారావు ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఏటీఎం సెంటర్లో ఈ కార్యక్రమం జరిగింది. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు అల్పాహార విందును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బింజు బుల్లయ్య, మాజీ ఎంపీటీసీ వంకధారి శ్రీనుబాబు, గ్రామ పార్టీ అధ్యక్షుడు షేక్ హుస్సేన్, వి.శ్రీనివాసనాయక్, గోవిందరావు, బింజు సాంబశివరావు, షేక్ రసూల్, బాబావాలి, షేక్ బాజీ, పఠాన్ నాగూర, వెంకటేశ్వరరావు, శేఖర్ నాయక్, నాగేశ్వరరావునాయక్ తదితరులు పాల్గొన్నారు.



బోయపాలెంలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న పార్టీ శ్రేణులు



జిల్లా పార్టీ కార్యాలయంలో రాజన్నకు నివాళి



ఎస్పీ కార్యాలయం ఎదురుగా...



వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు



ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా నిర్వహించిన అన్నదానం



60 అడుగుల రోడ్డులోని వైఎస్సార్ విగ్రహానికి...



ప్రకాష్‌నగర్ రిక్షాసెంటర్‌లో అన్నదానం చేస్తున్న నాయకులు